# సంపూర్ణ శరణాగతి

(భగవాన్ శ్రీ సత్యసాయిబాబాగారి "చిన్నకథ" జగత్ప్రసిద్ధం. అది అన్ని భాషల వారికి చిన్నకథే. ఆ కథలో ఎన్నో ఎన్నెన్నో భావార్థాలు, గూఢార్థాలు నిక్షిప్తమై వుంటాయి. వాటిని ఆస్వాదించి, ఆనందించండి. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్యోపన్యాసాల నుండి స్వీకరించి రచించిన ఆర్. సీతాలక్ష్మిగారి చిన్న కథ ఆధారముతో... మహర్షి)

ఒకానొక వూరిలో మహమ్మదీయుడైన, ధనవంతుడు అయిన ఓ వ్యాపారి ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతుండెడివాడు. ఆయన కుమార్తె చాలా అందగత్తె. ఆమెను కూడా ఆదర్శవంతముగా పెంచి పెద్ద చేశాడు. సంపూర్ణ శరణాగతిని అందుకొన్న పరమభక్తుని తన కుమార్తెకు భర్తగా ఎన్నుకోవాలనుకున్నాడు. అటువంటి భక్తుడు పరమ దరిద్రుడయినను ఫరవాలేదనుకున్నాడు. అటువంటి వ్యక్తికోసం మసీదులలోనూ, సత్రములలోనూ వెదకడం ప్రారంభించాడు.

ఒక శుక్రవారం మసీదులో ప్రార్థన ముగించుకుని తిరిగి వస్తుండగా మసీదుముందు ఒక నవ యువకుడు చింపిరి గుడ్డలతో, చెదరిన జుట్టుతో తన్మయంగా "అల్లా! అల్లా!" అని ఆవేదనతో ప్రార్థించడం చూశాడు. ఆ శ్రీమంతుడు వెం



## అసత్యము పలుకరాదు

మహర్షి

టనే అతని వద్దకు వెళ్ళి "ఓ యువకుడా! నీకు వివాహమయినదా?" అని అడిగాడు.

"యువకుడు" అయ్యా! నావంటి వారికి పిల్లనిచ్చువారెవ్వరు? నేనుండే ఇంటికి పై కప్పు లేదు. పైనా నేను వివాహం చేసుకుంటే నా సాధనకు అడ్డు తగులకుండా వుండాలికదా నా భార్య. అటువంటి కన్య దొరకవద్దా" అని సమాధానమిచ్చాడు. "ఇతనే నా కుమార్తెకు తగిన వరుడు అని నిశ్చయించాడు. అతి కొద్ది దినములకే అతనిని ఒప్పించి ఇద్దరికీ వివాహం జరిపించాడు.

ధనికుని కుమార్తె భర్త ఇంటికి కాపురం వెళ్ళింది. మరునాడు ఇల్లంతా శుభ్రపరచాలనుకున్నది. ఇల్లు శుభ్రపరుస్తుండగా ఓ మూల మట్టిపాత్రలో ఓ రొట్టెముక్క వుండడం చూసి భర్తతో "ఏమండీ! ఈ రొట్టె ముక్కను ఎందుకిలా దాచారు?" అని అడిగింది. "రేపు ఒకవేళ భిక్షమిత్తేటప్పుడు ఏమి దొరకకపోతే తినవచ్చు కదా అని దాచాను" అని సమాధానమిచ్చాడు ఆమె భర్త.

వెంటనే ఆమె.

"మీరేం భక్తులండీ! లోకాన్ని పాలించే అల్లా మీద ఇసుమంతయునను విశ్వాసము లేదు. ఆకలి పుట్టించిన భగవంతుడు తీర్చే మార్గము చూపించడా? ఈ విషయం తెలుసుకోలేని స్థితిలో వున్నారా మీరు?" అని ఆశ్చర్యపడి అడిగింది.

ఆమె మాటల వలన అతనికి జ్ఞానోదయం కలిగింది. భార్యకు భగవంతుని మీద వున్న విశ్వాసం తెలుసుకున్నాడు. ఆ రోజునుండి భార్య అడుగు జాడలలో నడుచుకొనుటకు నిశ్చయించుకొన్నాడు.

భక్తుల లక్షణము, భగవంతుని పట్ల సంపూర్ణ శరణాగత తత్త్వమును కలిగి వున్నాడంటే అటువంటి అనన్య భక్తి వుంటే వారి యోగక్షేమం భగవంతుడే చూసుకుంటాడు.

## బర్త్‌డే గ్రీటింగ్స్

పేర్లు: జ్యోతి
పుట్టినతేదీ: 27–5–83
అనిల్ కుమార్
పుట్టినతేదీ: 4–3–85
లావణ్య
పుట్టినతేదీ: 2–7–86
తల్లితండ్రులు: ఎస్.ఆర్. ప్రసాద్, అనసూయ
చిరునామా: 11–15–56, కాశీబుగ్గ, వరంగల్– 506 002.





వి. అశ్విత
పుట్టినతేది: 1 జులై 86
బంజారాహిల్స్
హైదరాబాద్

పేరు: మానస,
పుట్టినతేది: 30–6–91,
తల్లిదండ్రులు: ఉడుముల రాము,
శ్రీమతి నిర్మల,
చిరునామా: ధర్మవరం, అనంతపురం జిల్లా.
పిన్: 515 671.

